www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -322 శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాల్సిందే!



సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశం..

కంటెంట్ క్రియేటర్లతో ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాలని సోషల్ మీడియాకు కేంద్ర మంత్రి సూచన

జర్నలిస్టులు, మీడియా సంస్థలతో పాటు అందరికీ న్యాయమైన వాటా దక్కాలన్న అశ్విని వైష్ణవ్

డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని వెల్లడి

డీప్‌ఫేక్‌లు, ఏఐ కంటెంట్‌పై ఇప్పటికే నిబంధనలు కఠినతరం చేస్తున్న కేంద్రం

2లో.



## భారతీయ విద్యాభవన్ తరహాలో

# పబ్లిక్ స్కూళ్లు

### విద్యాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున పైలెట్ ప్రాజెక్టు

ఆరుట్ల పాఠశాల తరహాలో సకల వసతులు, రవాణా సౌకర్యాలు

క్యూర్ పరిధిలో అన్ని హంగులతో ఏర్పాటు

ఏఐ సాంకేతికతపై ఉపాధ్యాయులు, అధ్యాపకులకు శిక్షణ

ప్రాథమికస్థాయి నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ :

వర్సిటీలకు నిధుల అందజేతపై నివేదిక ఇవ్వండి



హైదరాబాద్ ,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,
రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో (హైదరాబాద్ నగరం వెలుపల) తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, బోధనా సిబ్బంది, రవాణా సౌకర్యం కలిగి ఉన్న రంగారెడ్డి జిల్లా మంచాల

మిగతా 2లో.

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎవోయూ

ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు

ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన

త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు

న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,
ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ,

మిగతా 2లో.

## తెలుగు తప్పనిసరి



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

తెలుగు భాషకు పట్టం కట్టే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు

1 నుంచి 10వ తరగతి వరకు తెలుగు కచ్చితంగా బోధించాలని ఆదేశాలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో మాతృభాష తెలుగుకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ తరాలకు తెలుగు భాషా సౌరభాన్ని

మిగతా 2లో.

## ముగ్గురు మంత్రుల పన్నాగం

తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు

అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం

కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం

వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్



ఖమ్మం,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,
తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని

మిగతా 2లో.

## 45 మంది ఐఏఎస్ ల బదిలీ

రాహుల్ బొజ్జాకు సాధారణ పరిపాలన శాఖ బాధ్యతలు

పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా కొత్త కలెక్టర్‌గా అనురాగ్ జయంతి

హైదరాబాద్,,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,
తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 45 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ బదిలీలలో భాగంగా అత్యంత కీలకమైన సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) బాధ్యతలను రాహుల్ బొజ్జాకు అప్పగించారు.

మిగతా




## న్యాయవ్యవస్థపై ఎన్‌సీఈఆర్‌టీ 'కుట్ర'..

సుప్రీంకోర్టు సంచలన తీర్పు!

వివాదాస్పద పాఠ్యపుస్తకంపై తక్షణ నిషేధం

బేషరతుగా క్షమాపణలు చెప్పిన కేంద్రం

అవినీతి పాఠ్యాంశంపై కఠిన చర్యలు..

మార్చి 11న తదుపరి విచారణకు ఆదేశం




న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,
న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను మంటగలిపేలా పాఠ్యపుస్తకాల్లో అభ్యంతరకర అంశాలను ప్రచురించిన ఎన్‌సీఈఆర్‌టీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఎనిమిదో తరగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో న్యాయవ్యవస్థలోని అవినీతిపై చేర్చిన అధ్యాయాన్ని తీవ్రంగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. ఆ పుస్తకంపై తక్షణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2లో.

## పోలవరం-నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమే

### సీఎం చంద్రబాబు



అమరావతి,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,
పోలవరం-నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, దీనిపై పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద జలాలను మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా తరలిస్తామని ఆయన శాసనసభలో వివరించారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు తాము ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. ఈ అనుసంధాన ప్రాజెక్టు వల్ల రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గురువారం నాడు శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.రాష్ట్రంలో నీటి భద్రతకు కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళుతోందని చంద్రబాబు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమలు, పెట్టుబడులకు నీరే కీలకమని అన్నారు. రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 793 టీఎంసీల నీరు నిల్వ ఉందని,

మిగతా 2లో.

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ

ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక

మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం

అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు ఆదేశం



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## తెలంగాణలో 45 మంది ఐఏఎస్ ల బదిలీ

మొదటిపేజీ తరువాయి

ఆయన జీఏడీ ముఖ్యకార్యదర్శిగా వ్యవహరిస్తూనే, బీసీ సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలను కూడా చూసుకోనున్నారు.సీనియర్ అధికారుల బాధ్యతల్లోనూ ప్రభుత్వం పలు మార్పులు చేసింది. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్ కుమార్‌ను, రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించింది. ఆర్థిక మరియు ప్రణాళికా విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బాధ్యతలు చేపట్టనుండగా, దేవాలయాల పర్యవేక్షణ బాధ్యతను ఎం. హనుమంతరావుకు (దేవదాయ శాఖ కమిషనర్) అప్పగించారు.ప్రజల సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి' రాష్ట్ర నోడల్ అధికారిగా డి. దివ్యను నియమించడం గమనార్హం. కేవలం సచివాలయ స్థాయిలోనే కాకుండా జిల్లాల పాలనలోనూ ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది. పలు జిల్లాల కలెక్టర్లను మారుస్తూ తీసుకున్న నిర్ణయంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కొత్త కలెక్టర్‌గా అనురాగ్ జయంతి నియమితులయ్యారు. ఈ భారీ బదిలీల ద్వారా పాలనలో కొత్త ఉత్తేజం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

## తెలుగు తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి

అందించడమే లక్ష్యంగా, వచ్చే 2026-27 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తెలుగును కచ్చితంగా ఒక సబ్జెక్టుగా బోధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేవలం స్టేట్ బోర్డు పాఠశాలలకే పరిమితం కాకుండా, సీబీఎస్ఈ (జదీూజు), ఐసీఎస్ఈ (×జూజు), ఐబీ (×దీ) వంటి అంతర్జాతీయ ప్రమాణాలతో నడిచే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోనూ మాతృభాషను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.
ప్రస్తుతం అనేక కార్పొరేట్ పాఠశాలల్లో మార్కుల వేటలో పడి తెలుగును విస్మరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కేవలం స్కోరింగ్ కోసమే అరబిక్, సంస్కృతం వంటి భాషలకు ప్రాధాన్యతనిస్తూ, తెలుగును అటకెక్కిస్తున్న తీరుపై ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు కనీసం తెలుగులో చిన్న వాక్యాన్ని కూడా సరిగ్గా చదవలేకపోవడం భాషా సంక్షోభానికి దారితీస్తోందని గుర్తించిన సర్కారు, తెలుగు తప్పనిసరి అమలు చట్టం-2018ని కఠినంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. గతంలో కోవిడ్ కారణంగా 9, 10 తరగతులకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తూ, 2025-26లో 9వ తరగతికి, 2026-27 నాటికి 10వ తరగతికి ఈ నిబంధనను వర్తింపజేయనుంది.
అయితే, విద్యార్థులపై పనిభారం పడకుండా ప్రభుత్వం ఒక వినూత్న మార్పును ప్రవేశపెట్టింది. ఇతర బోర్డుల విద్యార్థుల కోసం కఠినమైన 'సింగిడి' పుస్తకాలకు బదులుగా, అత్యంత సరళంగా ఉండే 'వెన్నెల' పాఠ్యపుస్తకాలను రూపొందించింది. కేవలం ఇతర రాష్ట్రాల నుండి వచ్చి 8వ తరగతి ఆపై తరగతుల్లో చేరే విద్యార్థులకు మాత్రమే ఈ నిబంధన నుండి మినహాయింపు ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై భారీ జరిమానాలు విధిస్తామని, చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రతి పాఠశాల తగినంత మంది తెలుగు ఉపాధ్యాయులను నియమించుకోవాలని, ఎస్‌సీఈఆర్‌టీ (౩జజుౣ) నిర్దేశించిన పుస్తకాలనే బోధించాలని స్పష్టం చేయడంతో, రాష్ట్రవ్యాప్తంగా తెలుగు భాషకు కొత్త ఊపిరి పోసినట్లయింది.

## పోలవరం-నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమే: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఈసారి పంటల సీజన్‌ను ముందుకు జరిపి, వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళిక రచించామని ప్రకటించారు. ఈ విషయంపై రైతులను చైతన్యవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తన లక్ష్యమని, దీనికోసం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై త్వరలోనే ఒక బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడించారు.

**ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే**

రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనివేనని చంద్రబాబు స్పష్టం చేశారు. 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు వచ్చాయని, తాము పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలు రాయలసీమకు తరలించామని వివరించారు. అందుకే ఆ ప్రాంతం నేడు రతనాల సీమగా మారుతోందన్నారు.

**వెలిగొండపై గత పాలకుల క్రెడిట్ చోరీ**

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఆ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.2500 కోట్లు అవసరమని, ఇప్పటికే ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.456 కోట్లతో శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా కుప్పం కాలువలో ట్యాంకర్లతో నీళ్లు పోసి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి డయాఫ్రాం వాల్‌ను గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాజెక్టును మళ్లీ పరుగులు పెట్టించి పుష్కరాల కంటే ముందే పూర్తి చేస్తామన్నారు.

**ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు**

ప్రస్తుతం రాష్ట్రంలోని జలాశయాలు 793 టీఎంసీల నీటితో కళకళలాడుతున్నాయని సీఎం తెలిపారు. జల సంరక్షణ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు సగటున 6 మీటర్లు పెరిగాయని, దీనివల్ల రూ.91 కోట్ల విద్యుత్ ఆదా అయిందని వివరించారు. తాను చేయని తప్పుకు 53 రోజులు జైల్లో పెట్టారని, అయినా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరివ్వాలన్న సంకల్పంతో పనిచేస్తున్నానని అన్నారు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, కొందరు కేవలం రాజకీయం కోసమే నీటి సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు, పరిశ్రమలకు నీరు అందించడమే లక్ష్యంగా ముందుకెళతామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## రాష్ట్రంలో అభివృద్దిపై వందరోజుల కార్యక్రమాలు

హైదరాబాద్,,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.
------

## ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాల్సిందే!

**సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశం..**

న్యూఢిల్లీ,,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమ ఆదాయాన్ని కంటెంట్ సృష్టించేవారితో న్యాయబద్ధంగా పంచుకోవాలని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. జర్నలిస్టులు, సంప్రదాయ మీడియా సంస్థలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, విద్యావేత్తలు, పరిశోధకులు ఇలా ఎవరైనా సరే, కంటెంట్ సృష్టిస్తే వారికి ఆదాయంలో సరైన వాటా దక్కాల్సిందేనని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ప్లాట్‌ఫామ్‌లు ఇతరులు అప్‌లోడ్ చేసే కంటెంట్ ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతున్నాయని, అందుకే కంటెంట్ సృష్టికర్తలకు కూడా వారి సరైన వాటా దక్కాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లోని కంటెంట్ క్రియేటర్ల నుంచి మొదలుకొని, తమ పరిశోధనలను పంచుకునే ప్రొఫెసర్ల వరకు అందరికీ ఈ న్యాయం జరగాలన్నారు. ఆదాయ పంపిణీలో న్యాయబద్ధతను తీసుకురావడం ద్వారా దేశంలో డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.
డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తున్న తరుణంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.
ఇదిలా ఉంటే.. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (వీవఱ) గతేడాది ఐటీ రూల్స్-2021కి కీలక సవరణలు ప్రతిపాదించింది. పెరిగిపోతున్న డీప్‌ఫేక్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించిన తప్పుడు సమాచారాన్ని అరికట్టడమే ఈ సవరణల లక్ష్యం. ఈ ముసాయిదా నిబంధనల ప్రకారం ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్ వంటి పెద్ద సోషల్ మీడియా సంస్థలు (50 లక్షలకు పైగా వినియోగదారులు ఉన్నవి) ఏఐ ఆధారిత కంటెంట్‌ను స్పష్టంగా లేబుల్ చేయాలి.వీడియోలు లేదా చిత్రాలైతే కనీసం 10 శాతం డిస్‌ప్లేను, ఆడియో అయితే మొదటి 10 శాతం వ్యవధిని ఈ లేబుల్ కవర్ చేయాలి. ఈ కంటెంట్‌కు శాశ్వత మెటాడేటా లేదా ఐడెంటిఫైయర్ జోడించాలని, దానిని మార్చడానికి లేదా తొలగించడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ ఏదైనా ప్లాట్‌ఫామ్ ఉద్దేశపూర్వకంగా లేబుల్ లేని ఏఐ కంటెంట్‌ను అనుమతిస్తే, అది ఐటీ చట్టం ప్రకారం 'తగిన శ్రద్ధ' (ఎబవ ఎఱశ్రీఱస్త్రవఅషవ) పాటించడంలో విఫలమైనట్లు పరిగణించబడుతుంది.

## భారతీయ విద్యాభవన్ తరహాలో పబ్లిక్ స్కూళ్లు

మొదటిపేజీ తరువాయి

మండలంలోని ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే ఈ వంద స్కూళ్లు ఉండాలని నిర్దేశించారు. గురువారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యకు చిరునామాగా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. ఇందుకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల తరహాలో నిర్మించాలని ఇంజినీర్లను ఆదేశించారు.
వీటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలనీ, ఏడాదిలో క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12ఇంటిగ్రేటెడ్ నూతన పాఠశాలల నిర్మాణం పూర్తి కావాలని సీఎం సూచించారు. నగరంలోని భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లలో ఉండే అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఉండాలని ముఖ్యమంత్రి తెలిపారు. క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 పాఠశాలలు, అదనపు గదులు, ఇతర వసతులు కల్పించనున్న 164 పాఠశాలల పనుల్లో ఎటువంటి రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారం రోజులు విద్యా సంబంధిత అంశాలకు కేటాయించాలని సీఎం సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు.. పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవసరమైన వసతుల కల్పన, ఇతర అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.కృత్రిమ మేధ (ఏఐ) ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచి దాని బోధనకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఏఐపై ఉపాధ్యాయులు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐతో ప్రపంచ వ్యాప్తంగా వచ్చే మార్పులను తెలుసుకొని దాని ద్వారా వచ్చే అవకాశాలు మన విద్యార్థులే అందిపుచ్చుకునేలా మన సన్నద్ధత ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. సాంకేతిక విద్యా విధానంలో అందుకు అనుగుణమైన మార్పులను తీసుకురావాలని కోరారు.
2026-2027 విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బ్రేక్ ఫాస్ట్ అందజేతకు సంబంధించి అధికారులు, హరేకృష్ణ మిషన్ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు ప్రతి విద్యార్థికి పాలు అందజేయాలనీ, ఇందుకు విజయా డెయిరీ నుంచి పాలను సేకరించాలని సీఎం ఆదేశించారు. అదే విధంగా విద్యార్థులకు ఎన్ని క్యాలరీలు అందజేస్తున్నామనేది తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్లు, రంగుల పెన్సిళ్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండే కిట్ ఇవ్వాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని బడ్జెట్‌లో పొందుపర్చేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## న్యాయవ్యవస్థపై ఎన్‌సీఈఆర్‌టీ 'కుట్ర'..

మొదటిపేజీ తరువాయి

ఇది కేవలం పొరపాటు కాదు న్యాయవ్యవస్థను కించపరిచేలా చేసిన ఉద్దేశపూర్వక కుట్ర అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**బుల్లెట్ తగిలి రక్తం చిందిస్తోంది: సీజేఐ**

విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. "ఎన్‌సీఈఆర్‌టీ ప్రయోగించిన బుల్లెట్ తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. కోర్టుల విశిష్ట చరిత్రను వివరించాల్సింది పోయి వ్యవస్థను అణచివేసేలా పాఠాలు రాయడం సరికాదు" అని మండిపడ్డారు. యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పట్ల అగౌరవం కలిగించేలా ఈ పాఠ్యాంశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులెవరో తేలేవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టబోమని, జవాబుదారీతనం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

**కేంద్రం బేషరుతు క్షమాపణ**

కోర్టు ఆగ్రహాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బేషరుతుగా క్షమాపణలు కోరారు. ఈ పాఠ్యాంశాన్ని ప్రభుత్వం ఏమాత్రం సమర్థించడం లేదని, పబ్లిక్ నోటీసు ద్వారా క్షమాపణలు చెబుతామని వెల్లడించారు. ఇప్పటికే వివాదాస్పద పుస్తకాల పంపిణీని నిలిపివేసి, వెబ్‌సైట్ నుంచి కూడా ఆ పాఠాలను తొలగించామని కోర్టుకు వివరించారు.

**కఠిన చర్యలకు ఆదేశం**

ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కాగా, సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీలు ఈ వివాదాన్ని కోర్టు దృష్టికి తీసుకురావడంతో సుప్రీంకోర్టు దీనిని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. ఈ కేసులో తదుపరి పరిణామాలు మార్చి 11న జరిగే విచారణలో వెల్లడికానున్నాయి.

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఃూగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు,
సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి.
రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

## ముగ్గురు మంత్రుల పన్నాగం

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. నిజంగా ధైర్యముంటే వాళ్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.---------------

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

# గ్లూకోజ్ లాలిపాప్ ను విడుదల చేసిన 'గ్లూకోవిటా'




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** విప్రో కన్స్యూమర్ కేర్ లైటింగ్ ప్రముఖ గ్లూకోజ్ బ్రాండ్ 'గ్లూకోవిటా' భారతదేశపు మొట్టమొదటి ఏకైక గ్లూకోజ్ లాలిపాప్ ను రూ.5 ధరకే విడుదల చేస్తున్నట్లు నేడు ప్రకటించింది. పిల్లలకు తక్షణ శక్తిని అందించేలా రూపొందించబడిన ఈ తియ్యని మిఠాయి 'గ్లూకోవిటా లాలిపాప్' గ్లూకోజ్ విటమిన్ 'సి' లతో నిండిన ఇది, నిరంతరం పాఠశాల, ఆటపాటలు, రోజూవారి పనులతో బిజీగా ఉండే పిల్లల శక్తిని తిరిగి నింపడానికి ఒక "ఎనర్జీ పవర్ బ్యాంక్ (శక్తిని నిలువ చేసే పరికరం)"లాగా పని చేస్తుందనీ విప్రో కన్స్యూమర్ కేర్,లైటింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్,ఎస్. ప్రసన్న రాయ్ తెలిపారు. ఈ కొత్త ఉత్పాదనకు మద్దతుగా ఒక టెలివిజన్ ప్రచార చిత్రం విడుదల చేశామన్నారు. ఇందులో "రాబిన్" అనే చురుకైన తెలివిగల బాలుడు ఒక పుట్టినరోజు వేడుకలో ఎదురైన క్లిష్ట పరిస్థితిని తన తెలివితేటలతో ఈ లాలిపాప్ అందించిన శక్తితో ఎలా అధిగమించాడో చూపించామని తెలిపారు. నేటి తరం పిల్లల్లో ఉండే శక్తిని,జిజ్ఞాసను ఈ ప్రకటన ప్రతిబింబిస్తూ, రుచి వినోదంతో కూడిన ఈ లాలిపాప్ వారి సాహసాలకు శక్తినిచ్చే వనరుగా ఎలా మారుతుందో వివరిస్తుందన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** రామ్ చందర్ కుమారుడు డాక్టర్ రాహుల్,చందన ల వివాహం పైగ ప్లాజా బేగంపేట అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీ వోస్ స్కూల్ ఎడ్యుకేషన్ డి పార్ట్మెంట్ తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ పో అధ్యక్షుడు, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్ లు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛం అందజేసే ఆశీర్వదించారు. రవీందర్,వెంకట్, నర్సింగ్,ప్రవీణ్, శంకర్ పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ ను మళ్ళీ తెరిపిస్తా



**ప్రజావినికిడి, (అంబర్ పేట్):** కాచిగూడ ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, దయాకర్,మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు. గత ఆరు సంవత్సరాలుగా హాస్టల్ ను మూసివేసారు. పూర్వ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చి మంత్రి ఈ హాస్టల్ని సందర్శించాలని కోరగా స్పందించిన మంత్రి లక్ష్మణ్ స్వయంగా ఎస్సీ హాస్టల్లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతోమంది ఈ ఎస్సీ హాస్టల్లో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగారని అలాంటి హాస్టల్ ను మూసివేయడం దురదృష్టకరమని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ హాస్టల్ కు ప్రత్యక బడ్జెట్ కేటాయించి నూతన భవనాన్ని నిర్మించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాచిగూడ హాస్టల్ పూర్వ విద్యార్థులు డాక్టర్.రుద్రవరం లింగస్వామి, బోయిని శ్రీనివాస్,గిరి, భూసిపాక గణేష్, గోవిందు, కుర్మయ్య,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌లో హిమాచల్ మంత్రి భేటీ

హైదరాబాద్,
**,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**
హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.



-------------

# పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పేటెంట్

**వెలుగుమెట్లలో 2023లో ఇళ్లు కూలగొట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**బాధితులకు ఇంటిస్థలం,ఇళ్లు ఇచ్చే బాధ్యత మాది**

**ప్రభుత్వ ప్రగతిని చూడలేని కేసీఆర్ & కో విష ప్రచారం**

**వరుస ఎన్నికల్లో ప్రజల బుద్ధి చెబుతున్నా మారని బిఆర్ఎస్ వైఖరి**

**కాళేశ్వరం ప్రాజెక్ట్ లో బిఆర్ఎస్ అవినీతికి బిజేపీ సహకారం**

**కేసీఆర్ అసెంబ్లీకి రావాలి..మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి..**

**మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ స్పష్టీకరణ..**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని,దీనికి మరోవైపు బిజేపీ నేతలు వంతపాడుతున్నారని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి ఆరోపించారు.

గురువారం నాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ బలరాం నాయిక్,రామ సహాయం రఘుమారెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, మాధవరెడ్డితో కలసి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,2023 జూలై 15న వెలుగుమట్లలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొట్టించిందని చెబుతూ నాడు కూల్చివేత సంఘటనల ఫోటోలను ప్రదర్శించారు.

అంతేగాక వెలుగుమెట్లలో పేదలకు ఇండ్లు తిరిగి కట్టిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసింది.కానీ ఇందిరమ్మ ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా అక్కడ అక్రమంగా ఉన్న ఇండ్లను తొలగించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు అక్కడ అర్హులైన పేదలకు ఇంటి స్థలం,ఇళ్లు ఇస్తాం. పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పెటెంట్. ఈవిషయంలో నిజంగా పేదలపై బిఆర్ఎస్ బావ మరుదులు, ఫాంహౌస్ లో ఉండి కుట్రలు చేస్తున్న కేసీఆర్ వెంటనే స్పందించి కాళేశ్వరంలో దోచుకున్న, దాచుకున్న సొమ్ములో కొంత భాగాన్ని బయటకు తీసి పేదలకు ఇళ్లు కట్టించి పాప పరిహారం చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను కాదని కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చేపట్టి ఎనిమిదవ వింతగా ప్రచారం చేసుకుంది. వారి హయాంలోనే లక్షలాది కోట్ల ప్రాజెక్ట్ కట్టడం, అవినీతి కారణంగా బీటలువారడం కూడా జరిగింది. నాలుగేళ్లలో 168 టిఎమ్‌సీ నీరు ఇస్తామని చెప్పి దీనిలో 50 టిఎంసీల నీటిని సముద్రం పాలుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బిఆర్ఎస్ కు ఎటీఎం గా మారిందన్న బిజేపీ నేతలు బిఆర్ఎస్ తో చేతులు కలిపారు. జస్టిస్ ఘోష్ కమీషన్ నివేదిక ఇచ్చినా, అసెంబ్లీలో తీర్మానం చేసి సిబిఐకి ఇచ్చినా ఇంతవరకు కేంద్రం కనీసం స్పందించలేదు.

బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో వదిలేసిన ప్రాజెక్ట్ లను మేం పూర్తి చేస్తున్నాం. 16 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీకి కేసీఆర్, బావ బావమరుదులు వచ్చి మాట్లాడాలి. వారు గతంలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మేం కచ్చితంగా అవకాశం ఇస్తాం.వచ్చి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలి.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,
బిఆర్ఎస్ ప్రభుత్వం నీటి ప్రాజెక్టుల విషయంలో ఉత్తర తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసింది. 196 టిఎంసీల నీరు ఇస్తామని చెప్పి 168 టీఎంసీలకు పరిమితం చేసింది. 50 టీఎంసీలు సముద్రంలో కలిపింది. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. మా ప్రభుత్వం వచ్చాక శ్వేత పత్రం ఇచ్చాం. కాళేశ్వరంపై చర్చించాం.కేంద్రం చర్యలు కోరాం. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 48వేల కోట్లు మిత్తీగా కట్టింది. కేంద్రప్రభుత్వం ఇకనైనా నిధులు ఇవ్వాలి అని కోరారు.

మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ అవినీతికి పాల్పడినందును దేశంలోని ప్రాంతీయ పార్టీల్లోకెల్లా ధనిక పార్టీగా మారింది.సుమారు వెయ్యి కోట్ల రూపాయిల ఫిక్స్డ్ డిపాజిట్లు , ఎలక్ట్రోరల్ బాండ్లు దీనికి నిదర్శనం. కాళేశ్వరం ప్రాజెక్ట్ కారణంగా ఏర్పడిన నష్టాన్ని కేసీఆర్ నుంచి వసూలు చేయాల్సిన అవసరం ఉంది. కాంట్రాక్టర్లు, కాసుల కోసమే బిఆర్ఎస్ అనుకూల నీటిప్రాజెక్టలను చేపట్టింది.

## అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ సంయుక్త కార్యదర్శిగా

# డాక్టర్ సమత రిబ్కా నియామకం







**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తన సేవలను గుర్తించి అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ సమత రిబ్కాను గురువారం నాడు నియమించడం జరిగింది. ఈ మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జెనీవా నుండి జాతీయ అధ్యక్షులు, అంతర్జాతీయ అంబాసిడర్ డాక్టర్ కుందారం రాజనందన్ విజ్ఞాన్ ఆమెకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో నియామక పత్రాన్ని అందజేశారు. సాయంత్రం డాక్టర్ సమత రిబ్కా నివాసం వద్ద ఘనంగా వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా బాణాసంచా,
కేక్ కటింగ్ భోజనాలతో ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు. తదనంతరం జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుందారం రాజనందన్ విజ్ఞాన్ కు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుందారం రాజనందన్ విజ్ఞాన్ మాట్లాడుతూ, సమతా రిబ్కా సామాజిక సేవలను గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆమె ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రజలకు అండగా ఉండి మానవ హక్కులను కాపాడాలని కోరారు. తర్వాత డాక్టర్ సమత రిబ్కా మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుందారం రాజనందన్ విజ్ఞాన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రజల సమస్యల పట్ల పోరాడుతానని మానవ హక్కుల ఉల్లంఘనను ఉపేక్షించేదే లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అపార్ట్మెంట్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

**ఆ ఇద్దరి సభ్యతంవాలపై ఆలోచన చేయాలని -ఖర్గేను కలిసి కోరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**
తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి



కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

-------------



# తగ్గేదెలే అంటున్న పెట్రోల్ మాఫియా..




## స్థానిక రిపోర్టర్ల సహకారంతో రెచ్చిపోతున్న పెట్రోల్ మాఫియా..

### ఘట్కేసర్, మేడిపల్లి, మల్లాపూర్ పరిధిలో రెచ్చిపోతున్న అక్రమ ఇంధన దందా..

**మామూళ్ల మత్తులో మాఫియాకు మీడియా మద్దతు...? -పట్టించుకోని లా అండ్ ఆర్డర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు..**

**ప్రజావినికిడి (హైదరాబాద్):**
ఘట్కేసర్, మేడిపల్లి,నాచారం పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్రమ పెట్రోల్ వ్యాపారం బహిరంగంగానే సాగుతున్నా నియంత్రించాల్సిన కొందరు స్థానిక రిపోర్టర్లే మామూళ్లకు ఆశపడి మాఫియాకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రమాదాలకు కారణమవుతున్న ఈ అక్రమ దందా మీద వరుసగా ఫిర్యాదులు వచ్చినా పరిస్థితి మారకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది.

**ఏ పోలీస్ స్టేషన్ పరిధుల్లో జరుగుతోంది.?**
ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి,నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ పెట్రోల్ మాఫియా కాలనీలలో యదేచ్ఛగా సాగుతున్న అధికార యంత్రాంగం మాత్రం కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందుతోంది.

**గత అగ్ని ప్రమాదం పాఠం కాలేదా.?**

గతంలో మేడిపల్లి రహదారి పక్కన అక్రమంగా పెట్రోల్ తీస్తున్న సమయంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని సామాన్యుల ప్రాణాలు



పోయినా,అధికార యంత్రాంగం తాత్కాలిక చర్యలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.
ప్రాణాలు పోయిన తర్వాత కూడా ఇప్పటివరకు కట్టడి చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా స్థానికులు పేర్కొంటున్నారు. స్థానికుల ఆరోపణలు చేస్తున్న మామూళ్లతో కేసులు నీరుగారుస్తున్నారు ఫిర్యాదులు చేసినా దాడులు లేవు, టాస్క్ ఫోర్స్ స్పందన కనిపించదు, స్థానికులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే మాఫియా సభ్యులు వాళ్లపై దాడులు చేస్తున్నారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసే తిరిగి ఫిర్యాదుదారులపైనే కేసులు పెడుతున్నారని భయంతో ఎవరు ముందుకు రావడం లేదు దానితో కాలనీ వాసులలో భయాందోళన వాతావరణం నెలకొంటోంది.

**లా అండ్ ఆర్డర్ టాస్క్ ఫోర్స్ మౌనం ఎందుకు.?**

అక్రమ ఇంధన చోరీ, నిల్వలపై ప్రత్యేకంగా నిఘా పెట్టాల్సిన లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు గట్టి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉక్కుపాదం ఎక్కడ,ఉత్తపాదం కూడా కనిపించడంలేదు.. అంటూ స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదం జరిగితే ఎంత తీవ్రంగా ఉంటుందంటే**

పెట్రోల్ తీసే సమయంలో ప్రమాదం జరిగితే అగ్నికి అందరూ ఆహుతి కావాల్సిందే. మాఫియా సభ్యులతో పాటు సాధారణంగా రోడ్డుపై వెళ్లే ప్రజలు,చుట్టుపక్క నివాస ప్రాంతాల వారు అగ్ని కి ఆహుతి కాక తప్పదన్న భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.
నివాస ప్రాంతాల్లో పెట్రోల్ నిల్వలు ఉండడంతో అగ్ని ప్రమాదాలకు అధిక అవకాశం ఉంటుందని,
ఈ అక్రమ చోరీతో ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం జరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

**స్థానిక ప్రజల విన్నపం**
అక్రమ పెట్రోల్ చోరీ,నిల్వ కేంద్రాలపై తక్షణ దాడులు చేయాలనిమాఫియాకు అండగా ఉన్న వారిపై కేసులు పెట్టాలని, సహకరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలనికాలనీల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పోలీసులు సివిల్ సప్లై అధికారులు సంయుక్త దాడులు చేయాలని, గుప్త గోదాముల గుర్తింపు చర్యలు తీసుకోవాలని మీడియా పేరుతో మాఫియా సహకారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంబంధించిన రిపోర్టర్ల పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పెట్రోల్ మాఫియా దందా కేవలం అక్రమ వ్యాపారం మాత్రమే కాదు, అది ప్రజల ప్రాణాలతో చెలగాటం, గతంలో జరిగిన అగ్ని ప్రమాదాలు అధికారులకు పాఠం కాలేదా అనే ప్రశ్నకు ఇప్పుడు ఉన్నత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఉందని ఇప్పటికైనా ఉక్కుపాదం పడుతుందా.? లేక మరో ప్రమాదం తర్వాతేనా చర్యలు ఉంటాయా.?


# "ఆత్మ రక్షణలో" బీజేపీ..!

**విశ్లేషణలో "విషయం" తెలియక బోర్లా పడ్డ వైనం**
**"చోటుచేసుకున్నదంతా" దుష్ప్రచారమా..!?**
**నిజాలు, అబద్ధాలు ఎవరివి ..?**
**వాస్తవాలు చెబితే వక్రీకరణలా..?**
**వాస్తవాలు గమనించి ఆత్మ విమర్శ చేసుకుంటే ప్రయోజనం**
**దుష్ప్రచారమని సాదసీదాగా వెళితే ఎవరికి నష్టం..?**
**ఇప్పటికైనా వాస్తవాలు గ్రహిస్తే సముచితమే..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ లో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆత్మ రక్షణలోపడ్డారు. "బిజెపిలో త్రిమూర్తుల తుస్సుమన్న రాజకీయం" పై కథనం వెలువడగానే సాయంత్రానికి త్రిమూర్తుల పేరిట ఓ మీడియా కథనాన్ని వడ్డి మరి వార్చారు. భారతీయ జనతా పార్టీలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న అనేక విషయాలను ఇటీవల మీడియా విశ్లేషణలు చేపట్టింది. జరుగుతున్న విశ్లేషణలను గ్రహించి నిగ్రహంతో వాటిని పరిష్కరించుకోవాల్సిన నాయకులు ఇప్పుడు కూడా మళ్లీ అదే పొరపాటుకు తావిస్తున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో బిజెపి అంటే నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్న విషయం అందరికీ తెలిసిందే. మంచి అయిన చెడు అయిన బాధ్యత వహించాల్సింది కూడా వీరే. షాద్ నగర్ బిజెపిలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అగ్ర నాయకుల వార్డుల్లో బిజెపి అధ్వాన్న స్థితి అన్న కథనాన్ని రూపొందించగా దీనిపై వాస్తవ వక్రీకరణ జరిగిందని బిజెపి రాజకీయ ఎదుగుదలకు విమర్శలు చేస్తున్నారని మళ్లీ చేతులు దులుపుకునే ప్రయత్నాన్ని నాయకులు చేస్తున్నారు. సదరు నాయకుల్లో ఒకరు ఎవరి ఎజెండా కోసం బిజెపిపై దృశప్రచారాలు ఘాటుగా ప్రశ్నించిన నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు అంటూ ఓ మీడియా పోస్ట్ వెలుగు చూసింది. "గజ్జికి లేని దురద జాలిం లోషన్ కు ఎందుకన్నట్లు..? కథనం రాసింది ఒకరైతే దానిని మరో వ్యక్తితో పోస్ట్ చేయించడం కొసమెరుపు. అంటే వాస్తవాలు రాసిన జర్నలిస్టుకు కనీసం వివరణ ఇచ్చుకునే పరిస్థితి కూడా లేకపోవడం విచారకరమని తెలుస్తుంది.
బిజెపిపై ఎవరు ఎందుకు దుష్ప్రచారాలు చేస్తారు..? ఏం అవసరం ఉంటుంది..? జరిగిన విషయాలు విశ్లేషణాత్మకమైన కథనాలను రూపొందిస్తే వాటిని స్వీకరించి మీడియా సమావేశం ఏర్పాటు చేయడమా? లేక వివరణలు ఇవ్వడమా? లేదా ఇలాంటి ప్రగతిశీల కార్యక్రమాలు పార్టీ చేపట్టాలి..? ఇలా ముందుకు సాగాలి..? ఈ ఆలోచన పక్కన పెట్టి రాసిన కథనాలపై విమర్శలు చేస్తే నాయకులకు ఏమొస్తుందో తెలియదు. ముఖ్యంగా ముగ్గురు నాయకులు కలువరని అందరికీ తెలుసు. కానీ ఒక నాయకుడు మిగతా ఇద్దరు పేరిట ప్రెస్ నోట్ ఒకరి పంపించడం కూడా వీరి విభేదాలను చూపిస్తున్నాయి. ముగ్గురు కలిసి వివరణ ఇచ్చుకోలేని పరిస్థితి ఎందుకని అనుమానాలు రేకెత్తుతున్నాయి. మీడియా పార్టీని బలోపేతం చేసుకునే దిశగా కథనాలను రూపొందించింది. అంతేతప్ప తమ బలహీనతలను కప్పిపుచ్చుకోవడానికి కాదు. చెప్పింది వింటే చెడిపోకుండా ఉంటుందన్న ప్రయత్నం.

**ఇవి విమర్శలేనా..?**

బిజెపి నాయకులు తమ ఓటమి, ఎన్నికల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు కొందరు దుష్ప్రచారాల నాటకం ఆడుతున్నారన్న సమాచారం అందుతుంది. బిజెపిపై




సమావేశం ఏర్పాటు చేస్తే క్యాడర్ ఏం చెబుతుందో మీడియా ముఖంగా అందరికీ అర్థమవుతుంది. ఇకపోతే దుష్ప్రచారాలు చేస్తున్నారని చెబుతున్న బిజెపి ఇది గ్రహించాలి. మొట్టమొదటి విషయం 28 వార్డు స్థానాలకు గాను 19 స్థానాలకు పార్టీ అభ్యర్థులను పరిమితం చేసింది వాస్తవం కాదా..? వార్డు నెంబర్ 2, వార్డు నెంబర్ 8లో ఇద్దరు యువ నేతలు చెట్ల వెంకటేష్, మల్చుల మురళిలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పని చేయలేదా? వారు కౌంటింగ్ ఏజెంట్లుగా వివరించలేదా..? ఇది దుష్ప్రచారమా జరిగిన నిజాల బిజెపి నాయకత్వమే చెప్పాలి. వార్డు నెంబర్ 25 లో మాజీ పట్టణ అధ్యక్షుడు మఠం రిషికేష్ పోటీ చేస్తే అక్కడ పార్టీకి చెందిన మరొకరు నర్సింహులు గా పోటీ చేశారు. మరి ముగ్గురు నాయకులు ఎందుకు పార్టీ రెబల్ ను సముదాయించి పోటీ నుండి తప్పించలేదు. బిజెపి ఎన్నికల కమిటీని ఏర్పాటు చేసి 20 మంది కమిటీ మెంబర్లను నియమించి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి ఎన్నికల ఇన్చార్జిగా పనిచేశారు. అదేవిధంగా రాజస్థాన్ రాష్ట్ర కార్యదర్శి ప్రియాంక, ఏపీ ఓబిసి మోర్చా అధ్యక్షుడు తదితరులతోపాటు స్థానికంగా అందే బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు, అలాగే మణికొండ రంగయ్య గౌడ్ లాంటి వారు ఉన్నారు. ఒకరు కూడా రెబల్ ను 25వ వార్డులో పక్కకు జరుపలేకపోయారు. శ్రీ వర్ధన్ రెడ్డి 16వ వార్డు, ఆరో వార్డులో అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డికి చెందిన 25వ వార్డులో బిజెపి అభ్యర్థుల కూచిన మొత్తం 310 ఓట్లు నిజం కాదా ఇది విమర్శలేనా లేకపోతే నిజాలు కావా..? 25వ వార్డులో బిజెపి టికెట్ రిషికేష్ కు ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ రెబల్ అభ్యర్థిని ప్రోత్సహించింది ఎవరు అని సాక్షాత్తు అభ్యర్థి ప్రశ్నిస్తున్నాడు. ఇక పదో వార్డులో బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ సతీమణి జయలక్ష్మి పోటీ చేసింది. ఇక్కడ తన ప్రచారం కోసం ముగ్గురు నాయకులు రాలేదని పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ హరిభూషణ్ పటేల్ పార్టీకి రాజీనామా చేసింది వాస్తవం కాదా..?

24 వ వార్డులో తనకు పూర్తిస్థాయి ప్రచార సహకారం లభించలేదని అందువల్లే ఓడిపోవలసి వచ్చిందని స్థానిక నాయకులు సరిగ్గా ప్రణాళికలు చేపట్టలేదని బిజెపి మహిళా అభ్యర్థి కుమారుడు పార్టీ బీజేవైఎం సీనియర్ నాయకుడు వంశీకృష్ణ మీడియా ముఖంగా ప్రశ్నించే లేదా..? ఇవన్నీ విమర్శలేనా..? దుష్ప్రచారాలేనా..? దయచేసి బిజెపి అధిష్టానం గుర్తించాలి.
ఇంకా ఏమైనా దుష్ప్రచారాల గురించి విమర్శల గురించి మీడియాతో మాట్లాడుతూ ఉంటే మీడియా కూడా తొవ్వి మీ ముందు పెట్టడానికి సిద్ధమే..!

**కొసమెరుపు..**

సోషల్ మీడియాలో విడుదలైన మీడియా ప్రకటనలో ముగ్గురు ఫోటోలు పెట్టి ఒక నాయకుడు బిజెపి పై దుష్ప్రచారాలు చేస్తున్నారంటూ విడుదల చేసిన ప్రెస్ నోట్ కు సంబంధించి ఇందులో మరో నాయకుడికి అసలు ఆ విషయమే తెలియదు తాను ఏ ఫోటో ఇవ్వలేదు ఎవరితో చెప్పలేదు అని మీడియాతో వివరణ ఇవ్వడం కోసం మెరుపు. ఇక ఎమ్మెల్యేకు వ్యతిరేకత వస్తుందన్న ఉద్దేశంతో ఇలాంటి కథనాలు వస్తున్నాయని అందులో వడ్డీ వార్చిన నాయకుడు మరో విషయం ఏమి గ్రహించాలంటే తొమ్మిదో వార్డు బిజెపి కౌన్సిలర్ అశోక్ ఇటీవల ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనను సన్మానించారు అందులో భాగంగా దాదాపు ఏడు కోట్ల వరకు పనులు కూడా ఇస్తామని పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెప్పారు. మీ దృష్టిలో వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేను మరి మీ కౌన్సిలర్ ఎలా కలిశాడు..? ఆయన వెంట బిజెపి నాయకులు కూడా ఉన్నారు కదా..? ఇది మీరు గ్రహించలేదా ఆత్మ విమర్శ చేసుకోవాలి.. ఇప్పుడు అర్థమైందా రాజా..!?



## శ్రీ సాయి బాబా కృప పొందే గొప్ప సదా అవకాశం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(దిల్ సూక్ నగర్):**
దిల్ సుఖ్ నగర్ శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ నందు శ్రీ సాయి నామ శతకోటి(వంద కోట్ల)జప మహా యజ్ఞము ముగింపు ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, సాయిబాబా శతకోటి మహా యజ్ఞం లేదా శతకోటి



నామ జప యజ్ఞం అనేది సాయి భక్తులు సాయి నామాన్ని కోటి సార్లు జపించి,బాబా కృపను పొందే ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
షాద్ నగర్ నియోజవర్గంలో ప్రజావినికిడి దినపత్రికలో పనిచేయడానికి అర్ సి ఇన్చార్జిషాద్ నగర్ టౌన్ రిపోర్టర్ మండలల వారీగా రిపోర్టర్ లు కావలెను..
ఆసక్తి కలవారు ఈ నెంబర్ కు కాల్ చేయగలరు.
8978701613. 7013016545

# మమతా బెనర్జీ కళ్లు తెరవాలి ! :సుప్రీం




**,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**
బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీతంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి. తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రాలను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీలించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమతమవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తెలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

### ఇన్‌స్టాలో వంద మిలియన్లు దాటిన ఫాలోవర్లు




**న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**
భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అ÷-జగ్గ÷ంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్ల సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

## పెన్షన్ల హామీ గుదిబండ కానుందా?

**పెంచితే ఖజానాపై బారీగా భారం**

**పెంచకుంటే విపక్షాల నుంచి విమర్శలు**

**మల్లగుల్లాలు పడుతున్న అధికార పక్షం**



**హైదరాబాద్,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**
ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారంపై విపక్ష బిఆర్ఎస్ ఎక్కడిక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బ్జడెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బ్జడెట్‌లో కేటాయింపులు చేయన్నుట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫింఛన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు మొదలుకాలేదు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాకే తమకు సమాచారం చేరుతుందని ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. పింఛను మొత్తాన్ని విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ప్రస్తుతం చేయూత పథకం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2016 చొప్పున, దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛను ఇస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు.. ఇప్పుడు పింఛన్ల పెంపుపై దృష్టి సారించింది. అయితే ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా? లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛను పెంచుతూ వెళ్లడమా? అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

## ప్రైవేట్ విద్యుత్ బస్సులకు ఆర్టీసీ డిపోలు

### ఆర్టీసికి ప్రయోజకరం కాదన్న లెఫ్ట్

### పునరాలోచన చేయాలని సిపిఎం లేఖ




అమరావతి,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**
ప్రయివేటు విద్యుత్ బస్సులకు ఆర్‌టిసి డిపోలను అప్పగించడాన్ని ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. పిఎంఇ పేరుతో ప్రయివేటు విద్యుత్ బస్సులను పూణెలికు చెందిన పినాకల్ కంపెనీ నిర్వహిస్తున్నట్లు, దానికోసం 11 డిపోలకు చెందిన 12 స్థలాలను వారికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పత్రికల్లో వార్తలు రావడం ఆందోళనకరమని తెలిపారు. పిఎం ఇ-బస్సు సేవ పథకంలో గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు పద్ధతిలో ప్రయివేటు సంస్థల ద్వారా బస్సులు నిర్వహించే పద్ధతి అటు ఆర్‌టిసికి, ఇటు ప్రజలకు ప్రయోజనం కాదని పేర్కొన్నారు. విజయవాడలోని విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2, తిరుపతిలో మంగళం డిపోలను పూర్తిగా, మరో ఎనిమిది డిపోలను పాక్షికంగా ప్రయివేటు వారికి ఇవ్వాలని ఆర్‌టిసి ఉత్తర్వులివ్వడం, మనుగడకు, ప్రజల ప్రయోజనాలకు నష్టకరమని పేర్కొన్నారు. మరికొన్ని సిఎన్‌జి బస్సులనూ నడపనున్నట్లు వార్తలొస్తున్నాయని, ఈ కొత్త విధానంపై కార్మిక సంఘాలతో, నిపుణులతో చర్చించడంతో పాటు, ఇతర రాష్ట్రాల్లో అమలుతీరుపై సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యుత్ బస్సులను నడపాల్సి వస్తే దశలవారీ ఆర్‌టిసి సంస్థ ద్వారానే నడపాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయం వుండాలని తెలిపారు. విద్యుత్ బస్సుల పేరుతో ప్రయివేటు కన్సార్టియంలకు రూ.కోట్లు విలువ చేసే డిపోలు, స్థలాలను ఇచ్చేసే ప్రతిపాదనలు అంతిమంగా ఆర్‌టిసికి, ప్రజల ప్రయోజనాలకు నష్టం కలుగజేస్తాయని వివరించారు. స్త్రీ శక్తి పథకం అమలు వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగిందని, సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగిందని తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా 4 వేల బస్సులు, 11 వేల మంది ఉద్యోగుల అవసరం వుందని కార్మిక సంఘాలు చెబుతున్నాయని, డిపోలను విస్తరించి రవాణా సౌకర్యాలను మరింత పెంచాల్సి వుందని పేర్కొన్నారు. డిపోల ప్రయివేటీకరణను ఉపసంహరించుకుని, రద్దీకి అనుగుణంగా బస్సులను, సిబ్బందిని నియమించాలని శ్రీనివాసరావు కోరారు.

## పవిత్ర రోజాలో ఆరోగ్య రహస్యం



**గుంటూరు,,ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**
రంజాన్ మాసంలో ఉపవాసదీక్ష ప్రత్యేకతే వేరు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపావాస దీక్ష చేయడం ఆరోగ్య రక్షణ రహస్యం దాగివుంది. పవిత్ర గ్రంథమైన ఖురాన్ ప్రకారం ఉపవాస దీక్షలు పాటించడం ఆరోగ్యానికి మంచిదేనని గ్రంథాలు తెలుపుతున్నాయి. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసదీక్షలు చేపట్టడడంవల్ల ఎంతో పుణ్యం, మంచి ఆరోగ్యంగా ఉంటామని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొంటున్నాయి. సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారం తీసుకోవడం ద్వారా జీర్ణకోశ సంబంధ వ్యాధులు దూరమవుతాయని ప్రకృతి వైద్యులు స్పష్టం చేస్తున్నారు.రోజావల్ల జీర్ణకోశ వ్యాధులు దూరం సహర్, ఇఫ్తార్ వేళలో ఆహారాన్ని తీసుకోవడంలో ఎన్నో శాస్త్రీయ కారణాలు కనిపిస్తున్నాయి. రుషులు, సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారాన్ని తీసుకునేవారని, ఉద యం, సాయంత్రం వేళల్లో ఆహారాన్ని స్వీకరించడం ద్వారా ఎన్నో లాభాలున్నాయి. తీసుకున్న ఆహారం సంపూర్ణంగా జీర్ణమవుతుందని, జీర్ణశక్తి పెరుగుతుందని, దీంతో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. రోజా సమయంలో ఎక్కువగా పండ్లు ఫలాలు తీసుకుంటారని వీటిలో ఫోరిక్ యాసిడ్, కాల్షియం ఉంటాయి. ఇవి ఎనిమియాను దూరం చేస్తాయి.సంవత్సరంలోని 12 నెలల్లో పవిత్రమైన రంజాన్ మాసానికి విశేష ప్రాముఖ్యత ఉంది. సూర్యోదయానికి ముందు ఆహారం తీసుకోవడంలోనే ఆరోగ్యం దాగి వుందని ఇస్లాం బోధిస్తుంది. మహ్మద్ ప్రవక్త కూడా ప్రాతఃకాలానికి ముందే ఆహారాన్ని స్వీకరించేవారని ఆయన అనుచరులు ఎన్నో హదీసులలో వివరించారు. ఉపవాస వ్రతం రోజా ఈ మాసంలోనే విధిగా నిర్ణయించబంది. వేయి మాసాలకన్నా అత్యంత విలువైన రాత్రి లైలతుల్ ఖద్ర్ మానవాళి మార్గదర్శనం కోసం దైవం పంపిన పవిత్ర గ్రంథం ఖురాన్ కూడా ఈ మాసంలోనే అవతరించింది. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న రంజాన్ మాసం రోజాలు ఉండేవారికి అంత పుణ్యం ఉంటుందని ఇస్లామిక్ గ్రంథాలు తెలుపుతున్నాయి. రోజా వల్ల మానవులను మంచివారుగా సౌశీల్యవంతులుగా, దైవభీతి గలవారుగా తీర్చిదిద్ద డం, దీనివల్ల భక్తిని పెంచే అవకాశం ఉంది. స్త్రీ పురుషులందరూ రోజా వ్రతాన్ని తప్పనిసరిగా పాటించాలని దేవుడు ఆదేశించాడు. ఎవరైనా దీన్ని తిరస్కరిస్తే మతభ్రష్టులు, మార్గభ్రష్టులు అయ్యే అవకాశముంది. మానవుల బలహీనతలను, వారి కష్టసుఖాలను బాగా తెలిసిన దేవుడు ఉపవాసాలను విధిగా చేసినప్పటికీ కొందరికి కొన్ని మినహాయింపులు కూడా ప్రసాదించారు. చిన్నపిల్లలు, బాటసారులు, వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, మతిస్థిమితంలేని వారు అపరిశుద్ధావస్తలో ఉన్న స్త్రీలు ఉపవాసవ్రతం నుంచి మినహాయింపు ఉంది. ఉపవాసాలు ఉండటంవల్ల మనుషులు ఆరోగ్య వంతులుగా ఉంటారని బ్లడ్ ప్రెషర్, షుగర్ సాధారణ స్థితికి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. జీర్ణ వ్యవస్థకు విశ్రాంతి కలుగుతుందని తెలిపారు. బరువు తగ్గడానికి ఉపయోగ పడుతుందనితెలిపారు.

# గిరిజన కళపై ఐదు రోజుల శిక్షణ



హైదరాబాద్,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,** గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ సూచనల మేరకు గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా వినూత్నంగా 20 మంది క్రాఫ్ట్ టీచర్స్ మరియు 10 మంది గిరిజన ఆర్టిజన్స్ మొత్తం 30 మందికి గిరిజన సంప్రదాయక కళల పైన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ అనే అంశంపై ఐదు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాదులో 26 వ తేదీ నుండి 2 మార్చ్ వరకు నిర్వహిస్తున్నారు. శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులు ఐటిడిఏ ఉట్నూర్, ఎటునాగారం, భద్రాచలం, ప్లెయిన్ ఏరియా నుండి సంబంధిత ఐటిడిఏ అధికారుల ద్వారా నామినేట్ చేయబడి రావడం జరిగింది. వీరందరికీ భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారు. అదేవిధంగా పదిమంది గిరిజన ఆర్టిజన్స్ కు ప్రతిరోజు వెయ్యి రూపాయల చొప్పున ఆనరోరియం కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టిఆర్ఐ సంచాలకులు డాక్టర్ వి సముజ్వల , టి ఆర్ ఐ సంగ్రహాలయ సంరక్షకులు డాక్టర్ డి సత్యనారాయణ , శిక్షణనిస్తున్న డైరెక్టర్ డా. సునీతా ప్రసాద్ బృందం, ట్రైనింగ్ కోఆర్డినేటర్ శ్రీమతి అజ్మీరా శైలజ , టిఆర్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

---------

# ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణ

**మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు -ఏపి కేబినెట్ సబ్ కమిటీలో నిర్ణయం**

అమరావతి,,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**

2027 జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరిగే గోదావరి పుష్కరాలను 6 జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన 2027 గోదావరి పుష్కరాలపై క్యాబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో భేటీ అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు కందుల దుర్గేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి కుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐదు అంశాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. గత భేటీలోని అంశాలు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖలు రూపొందించిన పీపీటీలు, మంత్రుల సలహాలు, సూచనలు తదితర అంశాలపై చర్చించింది. మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని క్యాబినెట్ సబ్ కమిటీ భావించింది. 8 నుంచి 10 కోట్ల మంది ఈ పుష్కరాలకు వస్తారని క్యాబినెట్ సబ్ కమిటీ అంచనా వేస్తోంది. 4516 మీటర్ల మేర 373 ఘాట్లు ఏర్పాటు చేయాలని



ప్రతిపాదనలకు అంచనా వేసింది. గతంలో ఉన్న 234 ఘాట్ల సంఖ్య పెంపునకు చర్యలు చేపట్టింది. పుష్కరాల ప్రధాన రోజుల్లో దాదాపు కోటి మంది వస్తారని అంచనా వేసింది. పవిత్ర స్నానానికి 2.25 కోట్ల మంది వస్తారని అంచనా వేసింది. భక్తుల సౌకర్యార్థం పిండ ప్రదానం ఘాట్లు, శానిటేషన్ పక్రియ, రోడ్లు, వాటర్ తదితర విషయాల్లో పక్కా ప్రణాళిక ఉండాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సాధారణ ధరలకే టెంట్ సిటీలు, హోమ్ స్టేలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌తో క్యాబినెట్ సభ కమిటీ చర్చించింది. ఈస్ట్ గోదావరిలో 102 ఘాట్లు, వెస్ట్ గోదావరి 40, కోనసీమ 175, ఏలూరు 36, కాకినాడ 5, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు.. మొత్తంగా 369 ఘాట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీలో మొదటి గోదావరి పుష్కర ఘాట్ పోలవరం జిల్లాలో గుండాల, చివరి ఘాట్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలో గోవలంక ఘాట్, వెస్ట్ గోదావరిలో నర్సాపురం ఘాట్ అని కమిటీ వెల్లడించింది. భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకుంది. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లను నియమించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది.

# చిన్నారి మృతి కారకులను శిక్షించాలి

## లేదంటే హైదరాబాద్‌ను దిగ్బంధిస్తాం

## మాజీమంత్రి తలసాని హెచ్చరిక

నాగర్‌కర్నూల్,,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,:** కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ కేంద్రంలో కుమ్మెర బాధితుల పక్షాన చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులలో దోషులపై చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని , అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అభం శుభం తెలియని చిన్నారి మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, దాడులు, దౌర్జన్యాలు, ఆలయాల్లో ప్రవేశంపై ఆంక్షలు కొనసాగడం బాధాకరమని అన్నారు. దేవుడిని దర్శించుకునే అర్హత బలహీన వర్గాలకు లేదా ? అని ప్రశ్నించారు. కుమ్మెర దోషులను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

# రాయలసీమ ఎత్తిపోతల పై మండలి లో వాగ్వాదం

,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**

శాసనమండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకం (రాయలసీమ లిఫ్ట్) అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నిలిచిపోయిన ఈ ప్రాజెక్టుపై ఇప్పుడు తమను ప్రశ్నించడం ఏంటని కూటమి ప్రభుత్వ మంత్రులు వైసీపీ సభ్యులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాలుగేళ్ల పాటు ఆగిపోయిన పనులకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ప్రభుత్వంపై బురద చల్లడమేంటని నిలదీశారు. ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ తీరును తీవ్రంగా ఎండగట్టారు. "రాయలసీమ లిఫ్ట్ పనులు 2020లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలతో ఆగిపోయాయి. ఈ విషయాన్ని నాటి తెలంగాణ మంత్రి హరీశ్ రావు స్వయంగా ప్రకటించారు. అలాంటప్పుడు, నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏం చేసింది? కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది మీ అసమర్థత కాదా?" అని పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రాజెక్టులు కొట్టుకుపోవడానికి కారణమైన జగన్ రెడ్డి ఓ రాయలసీమ ద్రోహి అని వారు అభివర్ణించారు. తమ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. "రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైసీపీ ప్రభుత్వం సీమకు 1 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. కానీ, మేం హంద్రీనీవా పనులు పూర్తి చేసి 190 రోజుల్లోనే 44 టీఎంసీల నీటిని తరలించాం.



ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుల్లో 366 టీఎంసీల నీటిని నిల్వ చేశాం. ఇది మా నాయకుడు చంద్రబాబు సమర్థతకు నిదర్శనం" అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లోనే రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందని, తాజా బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు. వైసీపీ ప్రభుత్వం జీఓ 365 తెచ్చి 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసిందని, గోరుకల్లు, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించిందని మంత్రులు ఆరోపించారు. "మీ దరిద్రపు పాలనలో, మీ అసమర్థ నాయకుడి చేతకానితనం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోయింది. ఆ నిజాన్ని కప్పిపుచ్చి ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తుంటే, వైసీపీ నేతలు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు" అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హయాంలో నిలిచిపోయిన పనులకు మమ్మల్ని బాధ్యులను చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని వారు హితవు పలికారు.

**వీర్రాజుపై దాడికి యత్నించిన వైసీపీ సభ్యులు**

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి రణరంగాన్ని తలపించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య చెలరేగిన వివాదం చివరకు తోపులాట వరకు వెళ్లడంతో సభలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ముగిసిన తర్వాత, ఈ అంశంపై మరింత చర్చ జరపాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం మొదలైంది. అయితే, మంత్రి వివరణ పూర్తయిందని స్పష్టం చేసిన మండలి ఛైర్మన్ మోషేనురాజు... తదుపరి ప్రశ్నకు అవకాశం కల్పించారు. ఈ తరుణంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు ప్రయత్నించగా... వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు. తమ నిరసన కొనసాగుతుండగానే సోము వీర్రాజుకు మైక్ ఎలా ఇస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ తదితరులు ఒక్కసారిగా వీర్రాజు సీటు వైపు దూసుకెళ్లారు. కేవలం వాగ్వాదానికే పరిమితం కాకుండా, ఆయనపై దాడికి యత్నించడంతో సభలో కలకలం రేగింది. పరిస్థితి విషమిస్తుండటంతో అప్రమత్తమైన మంత్రులు అనిత, గొట్టిపాటి రవికుమార్ వెంటనే సోము వీర్రాజుకు అండగా నిలబడి, వైసీపీ సభ్యులను అడ్డుకున్నారు.

# ఇంటర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్

## పట్టుబడ్డ నలుగురు విద్యార్థులు

హైదరాబాద్,,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,** రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షల రెండో రోజు గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్‌మీడియట్ బోర్టు సెక్రటరీ తెలిపారు. మొత్తం 4,63,354 మంది విద్యార్థులకు గాను 4,52,980 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. 10,374 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. వరంగల్‌లో 3, రంగారెడ్డి జిల్లాలో ఒకరు మాల్ ప్రాక్టీసు కు పాల్పడుతూ అధికారులకు పట్టుబడ్డారని పేర్కొన్నారు. వనపర్తి, వికారాబాద్, భద్రాద్రి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి పరీక్షా కేంద్రాల పర్యవేక్షణకు పరిశీలకులను నియమించినట్లు తెలిపారు.

# అదుపుతప్పిన అర్థబలం..

# ఆవిరవుతున్న ఆత్మీయత!

,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,**

డబ్బు.. ప్రపంచాన్ని శాసిస్తున్న శక్తి. ఒకప్పుడు అవసరాలను తీర్చే సాధనంగా ఉన్న ధనం నేడు మనిషి ఉనికిని నిర్ణయించే కొలమానంగా మారింది. సంపాదన ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రయాణంలో మనిషి తనని తాను కోల్పోతున్నాడు. ఎండమావి లాంటి విలాసాల వెనుక పరిగెడుతూ, కళ్ల ముందున్న జీవితాన్ని, బంధాలను విస్మరిస్తున్నాడు. అసలు ఈ ధనవ్యామోహం సమాజాన్ని ఎటు వైపు తీసుకెళ్తోంది?

**లగ్జరీ.. ఒక మత్తు మందు**

నేడు విలాసం అనేది అవసరం కోసం కాదు, అది ఒక అహంకార ప్రకటన. పక్కింటి వాడి వద్ద ఉన్న కారు కంటే ఖరీదైనది తన వద్ద ఉండాలి, స్నేహితుడు కొన్న ఫోన్ కంటే మెరుగైనది తన జేబులో ఉండాలనే తపన.. మనిషిని నిరంతర అసంతృప్తిలోకి నెడుతోంది.

కనిపించే విలాసం.. కనిపించని అప్పు: మధ్యతరగతి వర్గాల్లో ఈ ధోరణి మరీ ఎక్కువైంది. బ్యాంకు బ్యాలెన్స్ సున్నా ఉన్నా, క్రెడిట్ కార్డుల అండతో ఐదు నక్షత్రాల హోటళ్లలో విందులు, ఖరీదైన బ్రాండెడ్ వస్తువుల కొనుగోళ్లు సర్వసాధారణమయ్యాయి.

ఈఎంఐ ఉచ్చు భవిష్యత్తు ఆదాయాన్ని వర్తమాన విలాసాల కోసం ఖర్చు చేస్తూ, జీవితాంతం వడ్డీలు కట్టే శ్రామికులుగా మిగిలిపోతున్నారు.

**లైకుల కోసం లోకుల తిప్పలు**

సామాజిక మాధ్యమాలు ఈ అసూయను మరింత పెంచుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, ఫేస్‌బుక్ ఫోటోల్లో కనిపించే కృత్రిమ సంతోషాన్ని చూసి, అది నిజమైన జీవితమని భ్రమపడి సామాన్యులు కూడా అవే విలాసాల కోసం ఆరాటపడుతున్నారు. వేరొకరి



లైఫ్ స్టైల్ చూసి తనను తాను తక్కువ చేసుకునే ఈ కంపారిజన్ సిండ్రోమ్ మానసిక అనారోగ్యానికి దారితీస్తోంది.

ఆస్తుల వేటలో తెగుతున్న అనుబంధాలు

సంపద పెరిగే కొద్దీ సంస్కారం తగ్గుతోందనేది కాదనలేని నిజం. ధనార్జనే పరమావధిగా మారిన చోట నిజాయితీకి తావు లేకుండా పోతోంది. లంచగొండితనం, మోసాలు, కుంభకోణాలు అన్నీ ఈ విలాసవంతమైన జీవితంపై ఉన్న వ్యామోహం నుండే పుడుతున్నాయి. తల్లిదండ్రుల ప్రేమ కంటే ఆస్తుల వాటాలే ముఖ్యం అనుకునే స్థాయికి మానవ సంబంధాలు దిగజారుతున్నాయి. పలకరింపులు కరువైన ఇళ్లలో కేవలం ఏసీల చల్లదనం మాత్రమే మిగులుతోంది.

**కావాల్సింది తృప్తి.. ఆశ కాదు!**

అవసరానికి మించిన ఆస్తి, అదుపులేని ఆశ మనిషిని ఎప్పటికీ సంతోషంగా ఉంచవు. మనశ్శాంతి లేని కోట్లు ఉన్నా అవి కాగితపు ముక్కలతో సమానమే. సంపాదన లక్ష్యంగా ఉండాలి కానీ, అదే జీవితం కాకూడదు. విలాసాల వెనుక పరుగెత్తడం ఆపి, విలువల వెనుక నడిచినప్పుడే సమాజంలో మానవత్వం బ్రతుకుతుంది

# సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు

## ఆపరేషన్ చిన్నారి తల్లి ప్రత్యేక డ్రైవ్

## ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా




అమరావతి,,**ఫిబ్రవరి 26ప్రజావినికిడి,** సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. ఏపీ వ్యాప్తంగా 'ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన 'ఆపరేషన్ చిన్నారి తల్లి' పోస్టర్‌ను మంగళగిరి డీజీపీ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు. చిన్నారులపై లైంగిక నేరాల నివారణెళి లక్ష్యంగా చర్యలు చేపట్టామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో జీరో పెండెన్సీ - 60 రోజుల్లో ఛార్జ్‌షీట్లు, స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతం పెంచుతున్నామని తెలిపారు. తరచూ లైంగిక నేరాలకు పాల్పడే వారిపై సెక్సువల్ ఆఫెండర్స్ షీట్స్) నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. సున్నిత ప్రాంతాల్లో పటిష్టమైన రాత్రి గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లలో 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'లపై అవగాహన కార్యక్రమాలు... చిన్నారుల తల్లులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. బాధితులకు కౌన్సిలింగ్, పునరావాస సహాయం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

# దంచికొట్టారు



**జింబాబ్వేపై 72 పరుగులతో ఘన విజయం**
**టీమ్ ఇండియా సెమీఫైనల్ ఆశలు సజీవం**
**రాణించిన అభిషేక్, హార్దిక్, తిలక్, అర్ష్‌దీప్**
**భారత్ 256/4 జింబాబ్వే 184/6**



జింబాబ్వేపై 72 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్ రేసులో ఆశలను సజీవంగా నిలుపుకుంది. రికార్డు 257 పరుగుల ఛేదనలో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 184 పరుగులే చేసింది. ఓపెనర్ బ్రయాన్ బెనెట్ (97 నాటౌట్, 59 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీతో రాణించాడు. మారుమణి (20, 20 బంతుల్లో 2 సిక్స్‌లు), సికందర్ రజా (31, 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ (3/24) మూడు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 256 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (55, 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), హార్దిక్ పాండ్య (50 నాటౌట్, 23 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు సాధించగా, తిలక్ వర్మ (44 నాటౌట్, 16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హార్దిక్ పాండ్య 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

అభిషేక్ మెరిసెన్

ప్రపంచకప్‌లో వరుసగా నిరాశపరిచిన అభిషేక్ శర్మ (55) ఎట్టకేలకు ఫామ్‌లోకి వచ్చాడు. 3 ఫోర్లు, 4 సిక్సర్లతో చెలరేగిన అభిషేక్ 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. ఓపెనర్ సంజు శాంసన్ (24) జతగా తొలి వికెట్‌కు శుభారంభం అందించిన అభిషేక్.. ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్‌లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నమోదు చేశాడు. సహజశైలిలో ఎదురుదాడి చేసినా.. స్లో బాల్స్‌ను స్టాండ్స్‌లోకి పంపటంలో ఇబ్బంది పడ్డాడు. రెండు సిక్స్‌లు, ఓ ఫోర్‌తో ఆకట్టుకున్న సంజు శాంసన్.. భారీ షాట్‌కు వెళ్లి వికెట్ కోల్పోయాడు. ఇషాన్ కిషన్ (38) 4 ఫోర్లు, ఓ సిక్సర్‌తో దండెత్తినా.. వికెట్ కాపాడుకోలేదు. సూర్యకుమార్ యాదవ్ (33) 3 ఫోర్లు, 2 సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. అభిషేక్, సంజులు 48 పరుగులు, అభిషేక్, కిషన్‌లు 72 పరుగులు, అభిషేక్, సూర్యలు 30 పరుగుల భాగస్వామ్యాలు జోడించి భారీ స్కోరుకు గట్టి పునాది వేశారు.

హార్దిక్, తిలక్ అదరహో

14.2 ఓవర్లలో 172/4తో ఉన్న భారత్‌ను హార్దిక్ పాండ్య (50 నాటౌట్), తిలక్ వర్మ (44 నాటౌట్) తిరుగులేని స్థితిలో నిలబెట్టారు. హార్దిక్ కాస్త నెమ్మదిగా బాదినా.. తిలక్ వర్మ వస్తూనే బౌండరీతో దండయాత్ర చేశాడు. 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 23 బంతుల్లో హార్దిక్ పాండ్య అర్ధ సెంచరీ సాధించాడు. 4 సిక్సర్లు, 3 ఫోర్లతో తిలక్ 16 బంతుల్లోనే 44 పరుగులు పిండుకున్నాడు. ఈ జోడీ ఐదో వికెట్‌కు అజేయంగా 31 బంతుల్లోనే 84 పరుగులు జోడించింది. దీంతో భారత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 256 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. పవర్‌ప్లేలో 80/1తో నిలిచిన భారత్.. మిడిల్ ఓవర్లలో 107/3, డెత్ ఓవర్లలో 69/0 పరుగులు చేసింది. జింబాబ్వే బౌలర్లలో సికందర్ రజా (1/29) రాణించాడు.

సిక్స్‌తో మొదలెట్టి..

ప్రపంచకప్‌లో నిరాశపరిస్తూ వచ్చిన భారత బ్యాటర్లు జింబాబ్వేపై బ్యాట్ ఝులిపించారు. 17 సిక్సర్లు, 17 ఫోర్లతో రెచ్చిపోయారు. బౌండరీల రూపంలోనే ఏకంగా 170 పరుగులు పిండుకున్నారు. సంజు శాంసన్ సిక్సర్‌తో పరుగుల వేట మొదలెట్టిన భారత్.. హార్దిక్ పాండ్య వరుస సిక్సర్లతో ఇన్నింగ్స్‌ను ఘనంగా ముగించింది. 2026 టీ20 ప్రపంచకప్‌లో భారత్ స్కోరే అత్యధికం కావటం విశేషం.

## విండీస్ విజయంతో మారిన టీమిండియా సెమీస్ లెక్కలు

హాట్ ఫేవరెట్స్ ట్యాగ్‌తో టి20 ప్రపంచకప్ 2026 లో అడుగు పెట్టిన భారత జట్టుకు సెమీస్ చేరే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. గ్రూప్ దశలో వరుస విజయాలతో సూపర్ 8కు చేరిన భారత జట్టు.. ఒకే ఒక్క ఓటమితో సెమీస్ అవకాశాలను క్లిష్టంగా చేసుకున్నాయి. ఇప్పుడు భారత్ సెమీస్ చేరాలంటే మరో జట్టుపై ఆధారపడాల్సిన పరిస్థితి దాపురించింది. ఆదివారం జరిగిన పోరులో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా ఘోరంగా ఓడింది. ఏకంగా 76 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఫలితంగా టీమిండియా నెట్ రన్ రేట్ పాతాళానికి (-3.88) పడిపోయింది. ఇక సోమవారం జింబాబ్వేపై వెస్టిండీస్ గెలవడంతో టీమిండియా సెమీస్ చేరే అవకాశాలు మరింతగా సన్నగిల్లాయి. జింబాబ్వేపై వెస్టిండీస్ ఏకంగా 107 పరుగుల భారీ తేడాతో గెలిచింది. ఫలితంగా వెస్టిండీస్ నెట్ రన్ రేట్ o5.350కి చేరుకుంది. ఇక జింబాబ్వే నెట్ రన్ రేట్ -5.350. ఈ స్థితి నుంచి జింబాబ్వే సెమీస్ చేరడం దాదాపు కష్టమే. అయితే భారత్ పరిస్థితి ఏంటంటే మాత్రం.. కష్టమనే చెప్పాలి. ఇప్పుడు భారత్ సెమీస్ చేరాలంటే రెండు పనులు జరగాలి.అందులో మొదటిది మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ భారీ తేడాతో నెగ్గాలి. ఇక రెండోది సౌతాఫ్రికా వెస్టిండీస్, జింబాబ్వేలపై గెలవాలి. అప్పుడు భారత్ 4 పాయింట్లతో సెమీస్ చేరుతుంది. ఒకవేళ సౌతాఫ్రికా వెస్టిండీస్ చేతిలో ఓడితే మాత్రం టీమిండియా సెమీస్‌కు చేరడం కష్టమే. ఎందుకంటే.. జింబాబ్వేపై సౌతాఫ్రికా గెలిచే అవకాశాలు ఎక్కువ. దాంతో అప్పుడు సౌతాఫ్రికా వద్ద 4 పాయింట్ల ఉంటాయి. ఇక వెస్టిండీస్ సౌతాఫ్రికాపై గెలిచి భారత్ చేతిలో ఓడితే అప్పుడు విండీస్‌కు కూడా 4 పాయింట్లు ఉంటాయి. భారత్ తన చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే అప్పుడు టీమిండియా దగ్గర కూడా 4 పాయింట్లు ఉంటాయి. ఈ సమయంలో నెట్ రన్ రేట్ లెక్కలోకి వస్తుంది.



ప్రస్తుతం విండీస్, సౌతాఫ్రికాల నెట్ రన్ రేట్ భారత్ కంటే ఎంతో మెరుగ్గా ఉంది. అలాంటి పరిస్థితుల్లో విండీస్, సౌతాఫ్రికాలు సెమీస్ కు చేరతాయి. భారత్, జింబాబ్వేలు ఇంటిదారి పడతాడు. గురువారం జింబాబ్వేతో జరిగే పోరులో టీమిండియా భారీ విజయాన్ని అందుకోవాల్సి ఉంది. ఎలా అంటే 150 పరుగుల లక్ష్యాన్ని 11 ఓవర్లలోపు ఛేదించడం.. లేదంటే 100 పరుగుల తేడాతో గెలవడం వంటివి చేయాలి. అప్పుడే భారత జట్టు నెట్ రన్ రేట్ మెరుగవుతుంది. పోరాడి గెలిస్తే మాత్రం నెట్ రన్ రేట్ మైనస్‌లోనే ఉంటుంది. సౌతాఫ్రికాతో జరిగిన పోరులో టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్ పై కూడా విమర్శలు వస్తున్నాయి. అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టడం ఏంటంటూ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక అదే సమయంలో వరుసగా విఫలం అవుతున్న తిలక్ వర్మ, అభిషేక్ శర్మలకు ఛాన్స్‌లు ఇవ్వడంపై కూడా మండిపడుతున్నారు.

## సూర్య కుమార్ కొత్త అపార్ట్‌మెంట్ కొనుగోలు



టీమిండియా పురుషుల టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ భార్య దేవీషా యాదవ్ ముంబైలోని చెంబూర్ ప్రాంతంలో 7.18 కోట్లకు ఒక లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసింది. ఆస్తి రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం ఈ ఒప్పందం ఫిబ్రవరిలో రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది.ఈ 1,516.20 చదరపు అడుగుల అపార్ట్‌మెంట్ గోద్రేజ్ స్కై టెర్రస్‌లో ఉంది. ఆసక్తికరంగా ఏడాది కాలంలో ఈ జంట మూడు అపార్ట్‌మెంట్‌లు కొనుగోలు చేసింది. ఈ ఫ్లాట్ 1,402 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాను కలిగి ఉంది . రెండు పార్కింగ్ స్థలాలతో వస్తుంది. ఈ లావాదేవీలో రూ.35.90 లక్షల స్టాంప్ డ్యూటీ, రూ. 30,000 రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించారు. 2025లో, దేవీషా యాదవ్ అదే బిల్డింగ్‌లో 17వ, 18వ అంతస్తులలో రెండు అపార్ట్‌మెంట్‌లను కొనుగోలు చేశారు. ఇప్పుడు ఇప్పుడు 18వ అంతస్తులో మరొక అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. మూడో అపార్ట్‌మెంట్‌ను ఫిబ్రవరి 20, 2026న కొనుగోలు చేశారు. ఈ లావాదేవీపై 35.90 లక్షల స్టాంప్ డ్యూటీ, 30,000 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించారు. ఈ ఫ్లాట్ రెండు పార్కింగ్ స్థలాలతో వస్తుంది. జూన్ 2028 నాటికి డెలివరీ చేయనున్న ట్లు భావిస్తున్నారు. ఆస్తిని అమ్మింది గోద్రేజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్.స్క్వేర్ యార్డ్స్ డేటా ఇంటెలిజెన్స్ ప్రకారం, గోద్రేజ్ స్కై టెర్రసెస్ 1.05 ఎకరాల ప్రాజెక్ట్, ఇందులో 3దీఎఖ, 4దీఎఖ ఆప్షన్‌లు అందుబాటులో ఉన్నాయి. మార్చి 2024, ఫిబ్రవరి 2025 మధ్య, 25 అమ్మకాల రిజిస్ట్రేషన్లు జరిగాయి, మొత్తం 202 కోట్లు. సగటు ధర చదరపు అడుగుకు దాదాపు 52,433గా పేర్కొన్నారు.

## ఘనంగా అర్జున్ -సానియా ప్రీ వెడ్డింగ్ ఈవెంట్



### వచ్చే నెల 05న జరుగనున్న వివాహం

క్రికెట్ దిగ్గజం సచిన్ తెండుల్కర్ కుమారుడు అర్జున్ తెండుల్కర్ వివాహం వచ్చే నెల 05న జరగనుంది. అర్జున్ తన స్నేహితురాలు సానియా చందోక్‌ను పెళ్లాడనున్నాడు. ఈ క్రమంలో సచిన్ ఇంట పెళ్లి పనులు షురూ అయ్యాయి. ఇప్పటికే ప్రధాని నరేంద్రమోదీ సహా పలువురు సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందించారు. తాజాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, నీతా అంబానీ జామ్‌నగర్‌లో అర్జున్ -సానియా ప్రీ వెడ్డింగ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో సచిన్ ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు.ఈ ఈవెంట్‌లో సచిన్ మాట్లాడాడు. తమ కుమారుడి ప్రీ వెడ్డింగ్ ఈవెంట్‌ను నిర్వహించినందుకు ముకేశ్ అంబానీ కుటుంబానికి థాంక్స్ చెప్పాడు. 'మమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించినందుకు మీకు థాంక్స్. అర్జున్- సానియా జంటను ఆశీర్వదించేందుకు ఇది సరైన వేదిక. ఎప్పుడైతే మన కుమారుడు, ఎవరైనా అమ్మాయిని ఇంటికి తీసుకొచ్చి పరిచయం చేశాడంటే, అప్పుడే కొడుకు పెద్ద వాడయ్యాడని తెలుస్తుంది. వాళ్లు (అర్జున్- సానియా) ఒకరినొకరు ఇష్టపడుతున్నారు. నిన్ను ప్రేమించే వ్యక్తిని పెళ్లి చేసుకుంటున్నావు. అర్జున్ నిన్ను చూస్తూ గర్విస్తున్నా' అని సచిన్ కుమారుడి పట్ల ఎమోషనల్‌గా మాట్లాడాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.'రెండేళ్ల కిందట అనంత్- రాధిక పెళ్లి జరిగిన ఈ జామ్‌నగర్‌లోనే మళ్లీ అర్జున్- సానియా వివాహ వేడుక కోసం మనం కలుసుకున్నాం. సచిన్- అంజలీ ఎల్లప్పుడూ మా కుటుంబ సభ్యులే. ఈరోజు మీకు ఆతిథ్యం ఇస్తున్నందుకు మాకు సంతోషంగా ఉంది. మా స్కూల్‌లో చదువుతున్నప్పటి నుంచి అర్జున్‌ను నేను చూస్తున్నా. ఇప్పుడు నీ జీవితంలో ముఖ్యమైన, అందమైన జర్నీని ప్రారంభిస్తున్నావు. సానియా నీ చుట్టూ పాజిటివిటీ ఉంది. మీ ఇద్దరు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాం' అని నీతా అంబానీ అన్నారు. కాగా, సచిన్ తెండుల్కర్‌కు అంబానీ కుటుంబంతో మంచి సంబంధాలు ఉన్నాయి. ముకేశ్‌తో సచిన్‌కు వ్యక్తిగతంగానూ అనుబంధం ఉంది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సచిన్ ముంబయి ఇండియన్స్‌కు ఆడుతున్నప్పటి నుంచి ఇంకా దగ్గరయ్యారు.


## శివమ్ దూబె బౌలింగ్ తీరుపై కైఫ్ విమర్శలు



టీమిండియా బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబె బౌలింగ్ తీరుపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ విమర్శలు గుప్పించాడు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసే శివమ్ దూబె ఆల్‌రౌండర్ కాదని, కేవలం బ్యాటర్ మాత్రమేనని తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా సౌతాఫ్రికాతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా 76 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే.ఈ ఘోర పరాజయంతో టీమిండియా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. దర్జాగా సెమీఫైనల్ చేరుతుందనుకున్న టీమిండియా ఇప్పుడు ఒత్తిడిని అధిగమించి తప్పనిసరిగా వరుస రెండు మ్యాచ్‌లు గెలవడంతో పాటు రన్‌రేట్‌పై కూడా ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. జింబాబ్వేతో గురువారం తమ రెండో సూపర్-8 మ్యాచ్‌కు టీమిండియా సిద్దమైంది.ఈ మ్యాచ్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. శివమ్ దూబె బౌలింగ్ తీరుపై అసహనం వ్యక్తం చేశాడు. తుది జట్టులో సంజూ శాంసన్‌ను ఆడించాలన్నాడు. 'సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో ఫీల్డ్ సెటప్, బ్రెవిస్‌కు వైడ్ యార్కర్స్ వేయాలనే ప్రణాళికను చూస్తుంటే.. శివమ్ దూబె చాలా డిఫెన్సివ్‌గా బౌలింగ్ చేయాలనే ప్రయత్నంలో ఉన్నట్లు అర్థమైంది. అయితే ఎవడైనా 10వ ఓవర్‌లో డిఫెన్సివ్‌గా బౌలింగ్ చేస్తారా ఆ సమయంలో ఎవరైనా వికెట్ తీయడానికి అటాకింగ్ బౌలింగ్ చేస్తారు. నా అభిప్రాయం ప్రకారం శివమ్ దూబె కేవలం బ్యాటర్ మాత్రమే. అతను ఆల్‌రౌండర్ కాదు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసే ఆల్‌రౌండర్ టీమిండియాకు అవసరం లేదు. అతను అప్పుడప్పుడు ఒక వికెట్ తీయవచ్చు కానీ ఎప్పుడూ పరుగులు ఇచ్చుకుంటూనే ఉంటాడు. వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్‌లో అతను ఒకే ఓవర్‌లో నాలుగు సిక్సర్లు కూడా ఇచ్చే ప్రమాదం ఉందిటీమిండియా కాంబినేషన్‌లో సమతుల్యత లోపించింది. భారత్ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ల విషయంలో హద్దులు దాటి వెళ్తోంది. టాప్ 8 బ్యాటర్లలో ఆరుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లే ఉన్నారు. లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసం హార్దిక్ పాండ్యా ఐదో స్థానంలో వస్తున్నాడు. అదే మీ విన్నింగ్ ఫార్ములా అని మీరు భావిస్తే.. దానిని దృష్టిలో ఉంచుకుని జట్టును ఎంపిక చేయండి. ఆ లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసం సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకోండి' అని కైఫ్ సూచించాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో శివమ్ దూబె 2 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక వికెట్ తీసి 32 పరుగులిచ్చుకున్నాడు. ఈ ఏడాది దూబె 19.57 సగటుతో 7 వికెట్లు తీసాడు. అతని ఎకానమీ రేట్ 10 కంటే ఎక్కువగా ఉంది. బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తున్నా.. బౌలింగ్ అంత గొప్పగా లేదు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ కైఫ్ విమర్శలు గుప్పించాడు.

# ఒక్కటైన విజయ్ దేవరకొండ- రష్మిక





విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (విరోష్) పెళ్లి వేడుకలు రాజస్థాన్ ఉదయపూర్‌లోని ×ుజ మెమెంటోస్ (ఎకాయా ఉదయపూర్) హోటల్‌లో ఘనంగా జరుగుతున్నాయి. సరిగ్గా ఉదయం 10 గంటల 10 నిమిషాలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడు ముళ్లు వేసినట్లు సమాచారం. అతికొద్ది మంది అతిథుల సమక్షంలో మేళ తాళాల నడుమ ఈ వేడుక అట్టహాసంగా జరిగిందని తెలుస్తోంది. ఉదయపూర్ ప్యాలెస్ వేదికగా అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా విజయ్ దేవరకొండ -- రష్మిక మందన్న ఏడడుగుల బంధంలోకి అడుగు పెట్టారు. దాదాపు 8 సంవత్సరాలుగా డేటింగ్ చేస్తున్న ఈ జంట ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టి అభిమానులను ఖుషీ చేశారు.విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటి కావడంతో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శు భాకాంక్షలు తెలుపుతున్నారు. అటు విజయ్ ఫ్యాన్స్, ఇటు రష్మిక ఫ్యాన్స్ ఖుషీ ఖుషీ అవుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు.

# టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..





పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్టైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు.ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.





# మృణాల్‌తో సినిమా చేయాలనుంది : అల్లు అర్జున్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్‌తో కలిసి పనిచేయాలనే తన ఆసక్తిని బయటపెట్టారు. 'పుష్ప 2: ది రూల్' చిత్రానికి ఉత్తమ నటుడిగా 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్న సందర్భంగా మృణాల్ పంపిన అభినందనలకు ఆయన ఈ విధంగా స్పందించారు. ఈ పరిణామంతో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందా అనే చర్చ మొదలైంది.ఇటీవల జరిగిన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో అల్లు అర్జున్ 'పుష్ప 2' చిత్రంలోని నటనకు ఉత్తమ నటుడి అవార్డును గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్ ఆయనకు ప్రత్యేకంగా పూల బొకేతో పాటు ఓ అభినందన సందేశాన్ని పంపారు. "ప్రతి ప్రదర్శనలో మీరు చూపించే అంకితభావం, తీవ్రత, అద్భుతమైన ప్రతిభ నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ పురస్కారం మీకు అన్ని విధాలా అర్హమైనది" అని మృణాల్ తన సందేశంలో పేర్కొన్నారు.మృణాల్ పంపిన బొకే, నోట్‌ను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన బన్నీ, భవిష్యత్తులో ఆమెతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు తెలిపారు. "థ్యాంక్యూ సో మచ్ మృణాల్ ఠాకూర్. మీ అభినందన చాలా మధురంగా ఉంది. ఎప్పటికైనా మీతో కలిసి పనిచేయాలని ఆశిస్తున్నాను" అని అల్లు అర్జున్ రాసుకొచ్చారు. ఇప్పటివరకు వీరిద్దరూ కలిసి నటించకపోవడంతో బన్నీ పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప' ఫ్రాంచైజీలోని మూడో భాగంతో పాటు లోకేశ్ కనగరాజ్, అట్లీ దర్శకత్వంలో సినిమాలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్, అడివి శేష్‌తో కలిసి నటించిన 'డకాయిట్'

# 'విష్ణు విన్యాసం' ఈవెంట్‌లో నవ్వులే నవ్వులు



టాలీవుడ్‌లో తనదైన కామెడీ టైమింగ్, సహజ నటనతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు మరోసారి నవ్వుల పండుగ పంచడానికి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'విష్ణు విన్యాసం'. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో శ్రీవిష్ణు తనదైన శైలిలో చేసిన సందడి అందరి దృష్టిని ఆకర్షించింది.ఈవెంట్‌కు శ్రీవిష్ణు చేతిలో ఓ కోతి బొమ్మను పట్టుకుని రావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. స్టేజ్‌పై కూడా ఆ బొమ్మను వెంట ఉంచుకోవడంతో, దీని వెనుక ఉన్న కథేంటని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. దీనిపై శ్రీవిష్ణు స్పందిస్తూ సరదా వ్యాఖ్యలు చేశారు. "ఈ రోజు నా గ్రహస్థితి బాగోలేదని ఓ జ్యోతిష్యుడు చెప్పారు. అందుకే ఓ కోతి పిల్ల పక్కన ఉంటే అంతా మంచి జరుగుతుందని సలహా ఇచ్చారు. అయితే నిజమైన కోతిని తెచ్చుకుంటే కరుస్తుందేమోనన్న భయంతో ఈ బొమ్మను తీసుకొచ్చాను" అంటూ నవ్వులు పూయించారు. తన సినిమాలో కూడా జాతకాలను, గ్రహాలను బలంగా నమ్మే వ్యక్తి పాత్రలో నటిస్తున్నానని ఆయన చెప్పడంతో, ఇది సినిమా ప్రమోషన్‌లో భాగమని అందరికీ అర్థమైంది. ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా శ్రీవిష్ణు మాట్లాడుతూ... 'విష్ణు విన్యాసం' ఒక హిలేరియస్ జాయ్‌రైడ్ అని అభివర్ణించారు. నిర్మాత సుమంత్ నాయుడు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందన్నారు. దర్శకుడు యదునాథ్ మారుతీ రావు చాలా కూల్‌గా సినిమాను అద్భుతంగా తీశారని ప్రశంసించారు. హీరోయిన్ నయన్ సారికకు ఈ చిత్రంతో మంచి పేరు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా ఫస్టాఫ్ యువతకు, సెకండాఫ్ కుటుంబ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని, థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ పూర్తి సంతృప్తితో వెళతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


# అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది

రీసెంట్ డేస్ లో కొంతమంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అవుతున్నారు. ఇప్పటికే మన దగ్గర యంగ్ బ్యూటీస్ చాలా మంది. ఒకొక్క సినిమాకు ఒకొక్క హీరోయిన్ పరిచయం అవుతుంది. అయితే ఓ ముద్దుగుమ్మ మాత్రం ఇండస్ట్రీలో నాయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 22ఏళ్ల ఆ ముద్దుగుమ్మ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఆమె అందానికి, నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె తొలి సినిమానే వందలకోట్ల కలెక్షన్స్ రాబట్టింది. స్టార్ హీరోలు కూడా ఆమె నటనకు, అందానికి ఫ్లాట్ అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఓ సినిమా సంచలనం సృష్టిస్తుంది. ఆ సినిమాతో 22 ఏళ్ల హీరోయిన్ రికార్డ్స్ తిరగరాస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు అనీత్ పద్ద. వయసు 22 సంవత్సరాలు. పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించిన ఈ వయ్యారి.. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయ్యారా సినిమాతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. జూలై 18న విడుదలైన ఈ సినిమా రూ. 570 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది అనీత్ పద్ద. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి ట్రై చేశారు. అనీత్ పద్ద.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చేస్తుందట. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది అనీత్ పద్ద. ఇప్పటికే పలు యాడ్స్ చేసింది. ఇక సయ్యారా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ఊహించని విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ సుందరి.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సయ్యారా సినిమాపై చాలా మంది సెలబ్రెటీలు, స్టార్ హీరోలు కూడా ప్రశంసలు కురిపించారు. హీరోహీరోయిన్స్ పై పొగడ్తలు కురిపించారు.

.............



# హుక్ స్టెప్ ను కాపీ చేశారా?



నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ప్యారడైజ్. ఈ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో నాని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీ బజ్ నెలకొంది. నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ తో పాటు యాక్షన్ మోడ్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా ప్యారడైజ్ సినిమా నుంచి ఆయా షేర్ అనే సాంగ్ ను విడుదల చేశారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సాంగ్ ని విడుదల చేశారు. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఎక్కడ చూసిన ఈ సాంగే వినిపిస్తుంది. అలాగే ఈ సాంగ్ లోని హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. నాని ఈ సాంగ్ లో డాన్స్ అదరగొట్టాడు. ముఖ్యంగా హుక్ స్టెప్ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సాంగ్ హుక్ స్టెప్ ను కాపీ చేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని మీమ్స్ వైరల్ అవుతున్నాయి.తాజాగా ఓ యూట్యూబర్ మాత్రం ఇందులో నాని వేసిన హుక్ స్టెప్ నాదే అని, కాపీ కొట్టేశారని అంటున్నాడు. బాబా జాక్సన్ పేరుతో ఉన్న ఓ ఇన్ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో డాన్స్ వీడియోలతో పాపులర్ అయ్యాడు. డిఫరెంట్ డాన్స్ మూవీస్ తో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్నాడు. గతంలో ఓ ఫారెనర్ తో కలిసి ఈ డాన్స్ స్టెప్ వేశాడు. అదే స్టెప్ ను ఇప్పుడు నాని ప్యారడైజ్ సినిమాలో కాపీ చేశారని అంటున్నారు. కొంతమంది నెటిజన్స్ ఆ రెండు వీడియోలను పక్కపక్కన పెట్టి ఒరిజినల్, కాపీ అంటూ పోస్ట్ లు పెడుతున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613